క్లుప్తంగా

గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

పెద్దవూర : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు సుంకిరెడ్డి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ క్లబ్‌కు రూ.20వేల విలువైన క్రికెట్ కిట్, దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గా నిర్మాణానికి ఆర్థిక సాయం

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఈద్గా నిర్మాణానికి పటాన్ చెరువు సీఐ వేణు గోపాల్ రెడ్డి రూ.50వేలు ఆర్థిక సాయాన్ని ముస్లిం సోదరులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సీఐ వేణు గోపాల్ రెడ్డికి కృతజ్ఞులు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సలీం పాష, జానిమియ, ఇబ్రహీం, జయ్యద్ జాన్, మీరా వలి, అబ్దుల్ నబీ, చాంద్ పాష, హనీసు, సయ్యద్ హసన్ పాల్గొన్నారు.

నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలి

మిర్యాలగూడ అర్బన్ : పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రామ్మూర్తి, జగదీశ్ చంద్ర, మంగారెడ్డి, అయ్యూబ్, బీఎం.నాయుడు, రమేష్, మల్లయ్య, బాబునాయక్, రాములు పాల్గొన్నారు.

తాండ్రకుమార్‌కు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐయూ నాయకులు దివంగత నేత తాండ్రకుమార్ ప్రథమ వర్ధంతిని ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తాండ్రకుమార్ చిత్రపటానికి ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల సైదమ్మ, వస్కుల గోపి, మోహన్‌నాయక్, చంద్రకళ, కాశి, కిరణ్, వీరన్న, గురువయ్య, సైదానాయక్, లాలునాయక్, కవిత, మారయ్య, పాల్గొన్నారు.

క్రైస్తవుల ధర్నా

పెద్దఅడిశర్లపల్లి : క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ధర్నా అనంతరం వారు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జేబీఎం జిల్లా నాయకులు మద్దిమడుగు నెల్సన్, ఫ్రాన్సిస్, సదానందం, ప్రభాకర్, దయాకర్, అచ్చుత్, పెద్దులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని భద్రపరచడంలో నిర్లక్ష్యం తగదు

డిండి : ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి రైస్ మిల్లులకు అప్పజెప్పిన వరిధాన్యాన్ని భద్రపరచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్‌లో సదరు మిల్లుకు అనుమతులు రద్దు చేస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుకు కేటాయించిన ధాన్యంలో ప్రస్తుతం వరకు ఎంత సీఎంఆర్ బియ్యాన్ని ఎగుమతి చేశారన్న విషయాన్ని తెలుసుకోవడంతో పాటు మిగిలిన ధాన్యాన్ని త్వరతిగతిన మిల్లింగ్ చేయాలని సూచించారు. అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించారు.

చింతరెడ్డిని కలిసిన నాయకులు

అడవిదేవులపల్లి : రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం నల్లగొండలో కలిసి నూతనంగా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, మాజీ ఎంపీటీసీ రవి, గ్రామ సర్పంచ్ పకీరానాయక్ పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : నల్లగొండ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం కొండమల్లేపల్లి మండల రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ

నిడమనూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గెలాక్సీ వారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ సహకారంతో ఆల్‌ఇన్ వన్ బుక్స్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెడ్డి వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బూపత్ రెడ్డి, చంద్ర శేకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

నేటి నుంచి హజరత్ అబ్బాస్ దర్గా ఉర్సు

- వివిధ జిల్లాల నుంచి తరలిరానున్న భక్తజనం
- ఉర్సు, మహేశ్వరుడి కల్యాణం ఒకేసారి జరగడం ప్రత్యేకత
- హాజరుకానున్న పలువురు ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు


పీకేమల్లేపల్లిలోని హజరత్ అబ్బాస్ దర్గా


మక్క మహేశ్వరస్వామి దేవాలయం

చింతపల్లి : నల్లగొండ జిల్లాలో రెండో జాన్‌పహాడ్‌గా భావించే అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలకు ముస్తాబైంది. చింతపల్లి మండలం పీకేమల్లేపల్లిలో కొలువై ఉన్న ఈ దర్గా 54వ ఉర్సు ఈనెల 21నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, ప్రకాశం, ఖమ్మం, వరంగల్, మెదక్ తదితర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. దర్గాను దర్శిస్తే శరీరంలోని రుగ్మతులు తొలిగిపోతాయని, అనారోగ్యం పోయి ఆరోగ్యంతో ఉంటారని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఓ వైపు ఉర్సు మరో వైపు భక్త మహేశ్వరుడి కల్యాణం

అజహరత్ అబ్బాస్ దర్గా కింది భాగంలో ఉండగా, గుట్ట పైభాగంలో శ్రీగిరి భక్త మహేశ్వరస్వామి ఆలయం ఉంటుంది. ప్రస్తుతం ఇక్కడ ఒక వైపు భక్త మహేశ్వరస్వామి ఉత్సవాలు, మరో వైపు దర్గాలో ఉర్సు జరగడం ఇక్కడి ప్రత్యేకత. రెండు ఒకేసారి జరగడం ప్రత్యేకత. హిందూవులు, ముస్లింలులు మక్క మహేశ్వరస్వామి కల్యాణం, ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటుంటారు. ఇకపోతే హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ఈ దర్గా నిలిచిందని చెప్పవచ్చు. దర్గాకు వచ్చే భక్తులు మొదటగా కింది భాగంలో ఉన్న అజహరత్ అబ్బాస్ దర్గాను దర్శించుకొని పై భాగంలో ఉన్న భక్త మహేశ్వరిని దర్శించుకుంటారు. గుట్టపై శ్రీ వినాయక స్వామి, మహేశ్వరస్వామి, ఉమామహేశ్వర దేవి, ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు నవ విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. ఈ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన 75అడుగుల ఎత్తు గల మక్క మదీన శివలింగం నమూనల అలంకరణలు భక్తులను అమితంగా ఆకర్షిస్తాయి. ఇప్పటికే దేవాలయాలను విద్యుత్ దీపాలతో రంగులు అద్దే కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

దర్గాకు వెళ్లే మార్గం

చింతపల్లి మండలం మాల్, కుర్మేడు, కుర్రంపల్లి, సాయిరెడ్డి, మోద్గులమల్లేపల్లి మీదుగా బస్సు సౌకర్యం ఉంది. ఈ ఉర్సు ఉత్సవాల సందర్భంగా అన్ని రూట్లలో ఆర్టీసీ వారు బస్సులను ఏర్పాటు చేశారు. దర్గా నిర్వాహకులతో పాటు అన్ని శాఖల అధికారులతో దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్ ఇప్పటికే సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.

హాజరుకానున్న మంత్రులు, ఐఏఎస్ అధికారులు

అజహరత్ అబ్బాస్ దర్గా ఉర్సులో 53 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఐఏఎస్‌లు తప్పనిసరిగా హాజరుకావడం ఆనవాయితీగా వస్తోంది. ఐఏఎస్, ఐపీఎస్, ప్రజాప్రతినిధులు ఈ ఉత్సవాలకు హాజరుకానున్నారు.

ఉర్సు షెడ్యూల్ ఇదే

21వ తేదీన గురువారం రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు భక్తజన సందోహంతో ఒంటెపై గంధం ఊరేగింపు, ఉదయం 8 గంటలకు శ్రీగిరి భక్త మహేశ్వరస్వామి కల్యాణోత్సవం, 23న భక్తుల దీపారాధన, కందూళ్లు నిర్వహిస్తారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్


నాయుడుపాలెంలో భోగ్ బండార్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : గిరిజన ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అఖిల భారత బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జెండా ఎగురవేసి భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఉద్ధరణ కోసం సంత్‌సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి ఎనలేనిదని ఆయన చూపిన బాటలో గిరిజనులు నడడాలన్నారు. బంజారా జాతి ఐక్యతకు, అభ్యున్నతికి సంత్‌సేవా లాల్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల, తిరుమలగిరి(సాగర్) మండలాల ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, ఆంగోతు భగవాన్ నాయక్, వెనిగండ్ల సొసైటీ చైర్మన్ కేవీ రామారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రావుల చిన బిక్షం యాదవ్, స్థానిక సర్పంచ్ కిరణ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పెద్దిరాజు యాదవ్, కొట్టాల సర్పంచ్ పద్మవెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నాడని, బీఆర్ఎస్ పార్టీ కార్మికుల పక్షపాతి అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కేవీ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆదివారం రాత్రి బోయగూడెంలోని తన నివాసంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉమేష్‌రెడ్డి, ఎంపీపీ భగవాన్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, నిడమనూరు మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు వెంకటరమణ, సర్పంచులు జ్యోతి రామకృష్ణ నాయక్, నడ్డి లింగయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, రామునాయక్, శివాజీ పాల్గొన్నారు.

తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ : డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీకి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను వచ్చే విచారణ బృందాలకు తప్పుడు సమాచారన్ని అందిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ చెన్నయ్య హెచ్చరించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా దరఖాస్తులను విచారించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. విచారణ బృందాలు దరఖాస్తుదారుల ఇంటికి వచ్చినప్పుడు అవసరమై సమాచారాన్ని, పత్రాలను అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన లబ్ధిదారులు మాత్రమే కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. విచారణ అధికారులను తప్పుదోవ పట్టించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో విచారణ బృందాలకు లబ్ధిదారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు ఫిర్యాదు

మిర్యాలగూడ : మండలంలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకోని ఇళ్లు నిర్మిస్తున్నారని ఆ అక్రమార్కులపై, ఇళ్ల నిర్మాణానికి అనుమతిచ్చిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి విజయ్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్యకు ఆయన ఫిర్యాదు చేసి మాట్లాడారు. దామరచర్ల మండల శివారులోని సర్వే నంబర్ 825లోని ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమ పత్రాలు సృష్టించి అందులో అక్రమంగా ఇళ్లను నిర్మించి ఇతరులకు విక్రయిస్తున్నారని, ప్రభుత్వ భూమిలో నిర్మించే ఇళ్లను పంచాయతీ కార్యదర్శి సహకరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి విచారణ చేపట్టి అక్రమార్కులపై, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి


కలెక్టర్‌కు పోడు భూముల సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


అక్కంపల్లిలో పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు సంబంధించిన పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని కోరారు. సోమవారం రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల సమక్షంలో కలెక్టర్‌తో పోడు భూముల సమస్యపై చర్చించారు. మండలంలోని బొల్లారం పట్టి, యాపలపాయతడా, పొగిళ్ల, పాత కంబాలపల్లి గ్రామాలకు చెందిన రైతులు పోడు భూముల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, మద్దిమడుగు రవి, పొగిళ్ల సర్పంచ్ రవినాయక్, పార్వతి, మకట్‌లాల్, తదితరులున్నారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

పెద్దఅడిశర్లపల్లి : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులనుతీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండలం అక్కంపల్లి ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు- మన బడి' ప్రణాళికలో భాగంగా అదనపు తరగతి గదులు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ చైర్మన్ సిరసువాడ శ్రీను, సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ తరిరాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో మెలగాలి


రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ పోటీల్లో గెలుపొందిన నల్లగొండ జట్టు

హాలియా : క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, యువతులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని పేరూర్ శివాలయ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య అన్నారు. సోమేశ్వర స్వామి కల్యాణోత్సవం, జాతర సందర్భంగా అనుముల మండలంలోని పేరూర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు సోమవారంతో ముగిశాయి. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుతులు అందజేసి మాట్లాడారు. రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీల్లో నల్లగొండ జట్టు ప్రథమ బహుమతి గెలుపొంది రూ. 50వేలు నగదు, షీల్డ్‌ను కైవసం చేసుకుంది. రెండో బహుమతి గెలుపొందిన రంగారెడ్డి జట్టుకు రూ.40వేల నగదు, మూడో బహుమతి గెలుపొందిన హైదరాబాద్ జట్టుకు రూ. 30వేల నగదు, నాలువ బహుమతి గెలుపొందిన సోషల్ వెల్‌ఫేర్ రంగా రెడ్డి జట్టుకు రూ. 20వేలు, ఐదో బహుమతి గెలుపొందిన ఖమ్మం జట్టుకు రూ. 15వేలు, ఆరవ బహుమతి గెలుపొందిన సూర్యాపేట జట్టుకు రూ. 10వేలు, ఏడో బహుమతి గెలుపొందిన ములుగు జట్టుకు రూ. 5వేలు, ఎనిమిదవ బహుమతి గెలుపొందిన ఏకలవ్య వరంగల్ జట్టుకు రూ.5వేల నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, జిల్లా కబడ్డీ అసోషియేషన్ సభ్యులు, పీఈటీలు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి


అన్నదానం చేస్తున్న నాగలక్ష్మిభార్గవ్

మిర్యాలగూడ టౌన్ : సమాజ సేవలో ముందున్నప్పుడే మంచి గుర్తింపు అనేది ఉంటుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో అమవాస్య పర్వదినం సందర్భంగా ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అమవాస్య రోజు ప్రయాణికులకు అన్నదాన చేసేందుకు చిల్లంచర్ల నిర్మల–శ్రీనివాస్, మంచుకొండ లక్ష్మి- రమేష్ దంపతులు ముందుగకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజినల్ చైర్మన్ రాయపూడి భవానీ, ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య, ఆర్ఎస్ తిరునగరు పద్మావతి, ఆర్ఈసీ వీరేల్లి పద్మావతి, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కె. రమాదేవి, కార్యదర్శి జి. లక్ష్మి, కోశాధికారి ఉషాబాల, వాసవి క్లబ్ అధ్యక్షురాలు జి. అనిత, కార్యదర్శి టి. పుష్పవతి, కోశాధికారి జి. లత, సంధ్య పాల్గొన్నారు.

50శాతం రాయితీ కల్పించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణాలోని ప్రైవేట్ పాఠశాలల్లో బీసీ విద్యార్థులకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ చెన్నయ్యకు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ఫీజుల పెరుగుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, ఎల్‌కెజీలోనే పలు పాఠశాలల్లో రూ.40వేలకు పైగా వసూలు చేస్తున్నారన్నారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు రాచూరి మహేష్, పాలిశెట్టి అజయ్, ఇంద్రాచారి, యుగేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

నిడమనూరు: ఆటో బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండలంలోని వెంకటాపురం వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన గోలి శంకర్ ఆటోలో మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన పోలెపల్లి సైదమ్మ, ఈట గురువమ్మ, మచ్చ అంజమ్మ, బొడ్డు రమణ, మచ్చ రాధిక, బొడ్డు కావేరి, గుడెపురి కుమారి, మచ్చ లక్ష్మమ్మ, మేకల వీరమ్మ, మచ్చ సైదమ్మ కూలీ పనుల నిమిత్తం అనుముల మండలంలోని యాచారం గ్రామానికి సోమవారం ఉదయం బయల్దేరారు. ఆటో నిడమనూరు మండలంలోని వెంకటాపురం గ్రామం వద్దకు చేరుకోగానే అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలోని మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆంబులెన్స్‌లో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన మచ్చ సైదమ్మ కుమారుడు మచ్చ మహేష్ ఇచ్చి ఫిర్యాధు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి


మాట్లాడుతున్న తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని తాటికోల్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత అధికారులు అడ్డుకట్ట వేయాలని తాటికోల్ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మిబాలనారాయణగౌడ్ అన్నారు. సోమవారం దేవరకొండలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వారం రోజుల క్రితం తాటికోల్ వాగు నుంచి ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు తనపై పలువురు అధికార పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇసుకను తరలించేందుకు వినియోగించే ట్రాక్టర్లకు చలానా, ముందు ఇసుక రవాణాకు సంబంధించి బ్యానర్‌ను కట్టి ఇసుకను తరలించాలని, ఇందుకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను మాత్రమే గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గ్రామస్తుల సహకారంతో అడ్డుకున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేపై తాను ఎలాంటి ఆరోపణలు చేయలేదని, పలువురు తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి త్వరలోనే మైనింగ్, రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఉన్నా తాను బహిరంగ చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జూలూరు అంజయ్య, ఎరుకల అశోక్ గౌడ్, పల్సి కొండయ్య, ఎరుకల బక్కయ్య, జూలూరి పాండరయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనపై ప్రజావ్యతిరేకత మొదలైంది


బీడీ కార్మికులతో మాట్లాడుతున్న బాలునాయక్

చింతపల్లి : బీఆర్ఎస్ పాలనపై ప్రజావ్యతిరేకత మొదలైందని, ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే..హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతపల్లి మండల పరిధిలోని కుర్రంపల్లి, సాయిరెడ్డిగూడెం, మోద్గుల మల్లేపల్లి, పీకే మల్లేపల్లి, కిష్టరాయినిపల్లి, నర్సింహాపురం, రాయినిగూడెం, గడియగౌరారం గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు పర్యటించి కాంగ్రెస్ పాలన హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ బీడీ కార్మికుల పింఛన్లు రాక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం హామీలతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. 24గంటల కరెంటు అంటూ ప్రగల్భాలు పలుకుతూ నాలుగు గంటలు కూడా రైతులకు కరెంటు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ భవాని పవన్‌కుమార్, గోవర్ధన్, వెంకటయ్యగౌడ్, రవికుమార్, హరినాయక్, లింగంపల్లి వెంకటయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బొప్పని అంబేద్కర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

త్రిపురారం : మండలంలోని రూప్లా తండాకు చెందిన బుడి, డొంక తండాకు చెందిన ధనావత్ రాజు బీఆర్ఎస్ నాయకులు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దీంతో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సోమవారం మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి, రామ చంద్రయ్య బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని అంబేద్కర్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల మోతు సిద్ధార్థ బొప్పని అంబేద్కర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, యాకుబ్, అంజిరెడ్డి, వీరన్న, జనార్దన్, రహీం, సీతారాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, జహీద్ పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు..

మిర్యాలగూడ అర్బన్ : నిడమనూరు సమీపంలో బైక్‌ను తప్పించబోయి కూలీల ఆటో బోల్తా పడటంతో 10మంది కూలీలకు గాయాలపాలయ్యారు. దీంతో బాధితులను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రితో పాటు పరిస్థితి విషమంగా ఉన్న వారిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక వేత్త బత్తుల లక్ష్మారెడ్డి బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారందరికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

వ్యాసరచన పోటీలు

మిర్యాలగూడ అర్బన్ : బంజారాల జీవన విధానంతో ప్రకృతిని మిలితం చేసిన మహనీయుడు శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ ధనావత్ చిట్టిబాబు నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, నర్సిరెడ్డి, కృష్ణకాంత్, శ్రీహరి, చిన్యానాయక్, రవీందర్‌నాయక్, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని, రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన శక్తి కేంద్రాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమంలో అమరుడు సిరిపురం యాదయ్య


అమరువీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమ వీరుడు సిరిపురం యాదయ్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ అమరువీరుల స్థూపం వద్ద సిరిపురం యాదయ్య 13వ వర్ధంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో అమరులైన యువకిశోరాల కుటుంబాలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సుధాకర్, మురళియాదవ్, జయరాజ్, వెంకటయ్య, తిరుపతయ్య, సైదులు, హరి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని యాద్గార్‌పల్లి మండల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా విద్యార్థులు వివిధ వేషాధరణలో క్లాసు రూమ్‌లకు వెళ్లి బోధన నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మేడారపు నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు జిల్లోజు వెంకటేశ్వర్లు, నాగవెల్లి ఉపేందర్, ధీరావత్ అనూజ పాల్గొన్నారు.